క్లుప్తంగా

హిందూ బీసీలకు 46 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

కొల్లాపూర్: రాష్ట్రంలో జనాభా లెక్కల ప్రకారం హిందూ బీసీలకు 46 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని హిందూ బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు సుంకరి పురేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముస్లింలు, క్రిస్టియన్లను అక్రమంగా బీసీ జాబితాలోకి చేర్చారని మండిపడ్డారు. వారిని ఈబీసీ, సీబీసీ జాబితా నుంచి తొలగించి, ఈడబ్ల్యూఎస్ కోటాలో చేర్చాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి చూస్తుంటే బీసీ రిజర్వేషన్లను మెజారిటీ శాతం ముస్లింలు, క్రిస్టియన్లకు కట్టబెట్టే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

5 రోజులుగా తాగునీటి ఎద్దడి

తెలకపల్లి: మండలంలోని గౌరారంలో 5 రోజులుగా తాగునీ లేక గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. గ్రామంలో రెండు బోర్లు ఉన్నా ఇబ్బందులు తప్పడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. మిషన్ భగీరథ పైపు పగిలిపోవడంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. దీంతో గ్రామస్తులు వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నారు. ఎస్సీ కాలనీలో ఒక పంపు పని చేయడంతో గంటల లైన్లు నిలబడి నీళ్లు పట్టుకుంటున్నారు.

'బిహార్‌లో ఎస్ఆర్ సర్వే నిర్వహించొద్దు'

నాగర్‌కర్నూల్ రూరల్: బిహార్ రాష్ట్రంలో ఎస్ఆర్ సర్వేను ఆపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సాగర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిహార్‌లో నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల్లో తనకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగించి, ఎలాగైనా గెలవాలనే కుతంత్రాలకు బీజేపీ సిద్ధమైందని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, ఆర్.శ్రీనివాస్, గీత, అంజనేయులు, శ్రీరాములు, రామయ్య, శంకర్ నాయక్, అశోక్, తారాసింగ్ పాల్గొన్నారు.

విరాళం అందజేత

మన్ననూర్: అమ్రాబాద్ మండలంలోని బీకే తిర్మలాపూర్‌లో ఎల్లమ్మ తల్లి ఆలయం ఎదుట ధ్వజస్తంభం ఏర్పాటుకు ఉమామహేశ్వర ఆలయం పాలక మండలి సభ్యురాలు సంబు శోభ వెంకటరమణ రూ.5,116 విరాళం అందజేశారు. దాతలు ముందుకొచ్చి తోడ్పాటునందించాలని విరాళాలు అందించాలని ఆలయ పూజారులు శివయ్య, కృష్ణయ్య, లక్ష్మి కోరారు.

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు న్యాయం చేయాలి

కందనూలు: ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులలో నష్టం కలిగిస్తున్న జీఓ నంబర్ 2ను రద్దు చేయాలని శుక్రవారం అడక్వసి వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు వినతి పత్రం అందించారు. సంఘం నాయకుడు ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉద్యోగ పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు తీవ్రమైన అన్యాయం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో గుడిపల్లి నిరంజన్, కొంగరి జానయ్య, లక్ష్మణ్‌నాయక్, ఈశ్వర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆపదలో వేగంగా స్పందించాలి

నాగర్‌కర్నూల్ క్రైం: ఆపదలో ఉన్న క్షతగాత్రులు, రోగుల నుంచి ఏవైనా ఫోన్‌కాల్స్ వస్తే తక్షణమే 108 అంబులెన్సులు సంబంధిత ప్రదేశానికి చేరుకొని బాధితులను సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని జీవీకే ఈఎంఆర్ఐ జిల్లా మేనేజర్ శ్రీను అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఉన్న 108 అంబులెన్స్‌లోని పరికరాలు, వాటి పనితీరు, మందులు, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో అంబులెన్స్ సిబ్బంది ఈఎస్‌టీ మహేష్, పైలట్ జావేద్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి

తిమ్మాజీపేట: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండీ వహీద్ మృతి చెందడంతో శుక్రవారం పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. వహీద్ అనారోగ్యంతో చికిత్స కోసం ఇటీవల హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో చేరాడు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఎస్పీ ఆదేశాల మేరకు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.30వేల ఆర్థికసాయం అందజేసినట్లు ఎస్ఐ తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.





ఉప్పునుంతల కేదారేశ్వరాలయంలో..



జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో..

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు



అచ్చంపేటలో అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు



కల్వకుర్తిలో అమ్మవారికి సారె పెడుతున్న భక్తులు

సాక్షి, నెట్‌వర్క్: పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లావ్యాప్తంగా మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలను ఆచరించారు. దేవాలయాలు, ఇళ్లలోనూ నిష్ఠతో పూజలు చేశారు. వ్రతాలను ఆచరించిన మహిళలు ఉపవాస దీక్షలు పూని లక్ష్మీదేవికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సర్వ శుభాలు, సకల ఐశ్వర్యాలను ప్రసాదించాలని వరలక్ష్మీ దేవిని వేడుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. దేవికి ఇష్టపడమైన వంటలతో నైవేద్యాలు సమర్పించారు. తమ కుటుంబాలతో పాటు సర్వలోకానికి సుఖశాంతులు కల్గజేయాలని లక్ష్మీమాతను వేడుకున్నారు. అనంతరం మహిళలకు వాయినాలు ఇచ్చారు. వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో అమ్మవారికి సారె చీరతో అమ్మవారికి ఒడి బియ్యం పోశారు.



మంగనూర్‌లో..



సిర్సవాడలో..



కొల్లాపూర్ మాధవస్వామి ఆలయంలో..

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పెద్దకొత్తపల్లి: పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నర్సింహ అన్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను శుక్రవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగశేషి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్య, మాధవి, అశోక్‌రెడ్డి, శశికళ శివశంకర్, ఎల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతయ్య, నాగరాజు, లక్ష్మయ్య, మల్లేష్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

కోడేరు: మండలంలోని జనుంపల్లిలో శుక్రవారం మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్‌రావు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరయిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎవరూ అధైర్యపడొద్దని మిగిలిన వారికి రెండో విడతలో మంజూరవుతాయన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లయ్య, మహిపాల్ రెడ్డి, పాండేళ్ల సురేష్‌యాదవ్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

'కోళ్ల ఫారం అనుమతులు రద్దు చేయాలి'

కల్వకుర్తి రూరల్: మండలంలోని తాండ్ర గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా 65 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న కోళ్ల ఫారం పరిశ్రమను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వివిధ పార్టీల నాయకులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈ పరిశ్రమ ఏర్పడితే తాండ్రతో పాటు పోతేపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాల రైతులు, ప్రజలు ఇబ్బందులు పడతారని వాపోయారు. ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ, గ్రామసభ లేకుండా అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తుక్కుగూడ లక్ష్మారెడ్డి కోళ్ల పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి తీసుకున్నట్లు వారు చెప్పారు. కోళ్ల ఫాం ఏర్పాటయితే దుర్వాసనతో వాతావరణం కాలుష్యం కారణంగా ప్రజలు రోగాల బారిన పడతారని అన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, ఈశ్వరయ్య, సంజీవ్ యాదవ్, ఖైదీ సాయిరెడ్డి, ఆలీ, వెంకటమ్మ, రాజశేఖర్, రంగయ్య, మల్లేష్ పాల్గొన్నారు.



రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

యూరియా అధికంగా వాడితే పంటకు నష్టం

అచ్చంపేట రూరల్/బల్మూర్: పంటల అవసరానికి అనుగుణంగా సమతుల్య ఎరువుల వాడకం ద్వారా నేల స్వభావాన్ని కాపాడవచ్చని జిల్లా వ్యవసాయాధికారి యశ్వంత్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, రైతు సేవా కేంద్రం, బల్మూర్ మండలంలోని కొండనాగుల పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల గోదాంను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎరువుల స్టాకు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూరియా అధికంగా వాడకం పంటలకు, నేలకు దీర్ఘకాలంలో ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. యూరియా అమ్మకాల సమయంలో భూమి కలిగిన రైతులు తప్పనిసరిగా తమ పట్టా పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌ను సమర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏడీఏ చంద్రశేఖర్, ఎంఏఓ కృష్ణయ్య, ఏఓ నరేష్‌కుమార్ పాల్గొన్నారు.

లింగాల: మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులు, మండల కేంద్రంలోని పీఏసీఎస్‌ను శుక్రవారం జిల్లా వ్యవసాయాధికారి యశ్వంత్‌రావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.



వరి సాగు చేస్తున్న రైతులకు సూచనలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి యశ్వంత్‌రావు

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

చారకొండ: దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చెలమోని కృష్ణ అన్నారు. పార్టీ పిలుపు మేరకు బూత్ స్థాయి మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బీజేపీ మండల నాయకులు సిర్సనగండ్ల పరిధిలోని అయోధ్యనగర్‌లో ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశంలో పేదరిక నిర్మూలన, అవినీతి అంతం కావాలంటే బీజేపీ అధికారంలో కొనసాగాలన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు శ్రీరాములు, నరేష్, పగడాల తిరుపతయ్య, తోట శంకర్, వేణు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



కేంద్ర పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

బాధిత కుటుంబానికి పరామర్శ

తిమ్మాజీపేట: ఇటీవల మండల కేంద్రానికి చెందిన మేహరాజ్ ఆత్మహత్య చేసుకోవడంతో బాధిత కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి పరామర్శించారు. వెంకట్రాంరెడ్డి, ఉస్మాన్, వివేక్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, భాస్కర్‌రెడ్డి, రవూఫ్, దేవస్వామి, లింగం, ఎల్లారెడ్డి, నాగసాయిలు, బెన్నీ, మనోహర్, రవీందర్‌రెడ్డి, వెంకటయ్య, మల్లేష్, యాయఖాన్, అమీర్, వెంకట్రాం ఉన్నారు.

ఘనంగా నూలు పౌర్ణమి



అచ్చంపేట రూరల్: భక్తమార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి 45వ నూలు పూర్ణిమ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా వాహనాన్ని అలంకరించి వాహనంపై మగ్గం నేసుకుంటూ పట్టణ పుర వీధుల గుండా ర్యాలీగా తీసుకెళ్లారు. అనంతరం భక్తమార్కండేయ శివాలయంలోని స్వామివారికి సమర్పించారు. కోలాటాలు, అడుగుల భజనలతో ఊరేగించారు.

కల్వకుర్తి రూరల్: పట్టణంలో పద్మశాలీల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం భక్త మార్కండేయ శోభ యాత్ర భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి భవన్ నుంచి యాత్ర పట్టణ పురవీధుల గుండా సాగింది. భజనలు కోలాటాలు వేస్తూ యాత్ర పండుగల సాగింది. మార్కండేయ చిత్రపటాన్ని ఊరేగించారు.

గుండాలలో న్యాయమూర్తి ప్రత్యేక పూజలు

వెల్దండ: మండలంలోని గుండాలలోని శ్రీ అంబా రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం కల్వకుర్తి జూనియర్ సివిల్ జడ్జి కావ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జడ్జిని శాలువాలతో సన్మానించారు. అనంతరం కోనేరును ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా జడ్జి కవిత, రోహిత్, కిసాన్‌సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, పురోహితులు కృష్ణయ్యశర్మ, శివశర్మ, నరహరిశర్మ, సంతోష్‌శర్మ, సురేష్‌శర్మ, కిషన్‌ప్రసాద్ తదితరులు ఉన్నారు.

శ్రీశైలం నిర్వాసితుల సమావేశం

పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోల్‌లో శ్రీశైలం ముంపు బాధితుల నిర్వాసితుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 40 ఏళ్లుగా శ్రీశైలం నిర్వాసితుల గోడును ఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు తమ గురించి చర్చించారని, ఇదే ఉత్సాహాన్ని కలిసికట్టుగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామోజీరావు, గోవింద్ రావు, బాలయ్య, కురుమూర్తి, విష్ణు, బాలరాజు, బాలీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారంలో అన్యాయం

ఊర్కొండ: బీసీలకు రాజ్యాధికారంలో అన్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఆనాటి నుంచి నేటి వరకు పాలకులు బీసీలను విభజించి పాలిస్తున్నారని, బీసీలందరూ ఐక్యంగా ఉండి రాజ్యాధికారాన్ని సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు మ్యాకల శ్రీనివాసులు, సుదర్శన్, నాయకులు జంగయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్, నాగరాజు, బ్రహ్మచారి, శ్రీనివాస్, యాదయ్య, గోపి, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

నాగర్‌కర్నూల్ క్రైం: ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని, విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్ద ముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో రోగులకు అందుతున్న మందులు, రికార్డుల నిర్వహణ, శుభ్రత, వైద్య సిబ్బంది హాజరు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ రోగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

శుభ్రత పాటించాలి

ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే ఫ్రై డే కార్యక్రమాన్ని గ్రామాల్లో పకడ్బందీగా నిర్వహించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీపురంలో నిర్వహించిన డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. గ్రామంలో నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేశారు. అనంతరం మట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటిలో ఫీవర్ సర్వే నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో వారానికొకసారి ఫాగింగ్ చేయించాలన్నారు. గ్రామంలో డెంగీ, మలేరియా కేసులు నమోదవ్వకుండా పంచాయతీ కార్యదర్శి పకడ్బందీగా చర్యలు చేపట్టాలని, ఎక్కడయినా డెంగీ కేసు నమోదయితే చుట్టుపక్కల ఉన్న ఇళ్ల వారి రక్త నమూనాలు తీసుకొని పరీక్షలు చేయాలని సూచించారు. జ్వరం, జలుబు, ఒళ్లు నొప్పులతో బాధపడుతున్న రోగులు నిర్లక్ష్యం చేయకుండా పీహెచ్‌సీలను సంప్రదించి వైద్యం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ డీఎంహెచ్ఓ డా.రవికుమార్ పాల్గొన్నారు.



శ్రీపురంలో శుభ్రతపై వైద్య సిబ్బందికి సూచలిస్తున్న కలెక్టర్ బాదావత్‌సంతోష్

'తాగునీటి ఇబ్బందులు రానివ్వం'

నాగర్‌కర్నూల్: స్థానికులకు తాగునీటి సమస్యను తీర్చడమే అమృత్ 2.0 లక్ష్యమని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శుద్ధమైన తాగునీరు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ పథకం కింద రూ.36 కోట్లతో చేపట్టిన వాటర్ ట్యాంక్‌లు, పైప్‌లైన్ పనులకు సంబంధించి జిల్లా గ్రంథాలయ సమీపంలో శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, గ్రంథాలయ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

పట్టణంలోని నల్లవెల్లి రోడ్డులో రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి, పట్టణంలో శాశ్వత అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బిజినేపల్లి మండలానికి సంబంధించిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్ రెడ్డి లబ్ధిదారులకు అందించారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

తిమ్మాజిపేట: మారుమూల గ్రామాల్లో సైతం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని వేములనాయక్‌తండా పరిధిలోని సూర్యానాయక్‌తండాలో రూ.12 లక్షల వ్యయంలో నిర్మించనున్న అంగన్‌వాడీ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం ఆయన భూమిపూజ చేశారు. అంగన్‌వాడీల ద్వారా చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందుతుందని, వాటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం తండాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఇప్పలపల్లిలో రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా పాఠశాల సమీపంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీదేవి, పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, నాయకులు ఉస్మాన్, వివేక్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, భాస్కర్‌రెడ్డి, రవూఫ్, దేవస్వామి, లింగం, ఎల్లారెడ్డి, నాగసాయిలు, బెన్నీ, మనోహర్, రవీందర్‌రెడ్డి, వెంకటయ్య, కిషన్, ఏపీఓ సత్యం, సూపర్‌వైజర్లు బాలమణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



ఇప్పలపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

సైన్స్ ఫలాలు అందరికి అందాలి

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ సైన్స్ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలన్నారు. ప్రజలు, ప్రగతి, సత్యం కోసం సైన్స్ అనే ఆశయాలతో జన విజ్ఞాన వేదిక ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం సైన్స్ మునుపెన్నడూ ఊహించినంత వేగంగా నూతన ఆవిష్కరణతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రామిరెడ్డితో పాటు పలువురు అధ్యాపకులు జనవిజ్ఞాన వేదిక సభ్యత్వం స్వీకరించారు. లక్ష్మీనరసింహారావు, నెహ్రూ ప్రసాద్, జంగయ్య, నరేష్, రవీందర్ పాల్గొన్నారు.



అధ్యాపకులకు సభ్యత్వాలు అందజేస్తున్న చంద్రశేఖర్

సోదర సోదరీమణుల ఆత్మీయతకు ప్రతీక

కల్వకుర్తి టౌన్: రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ అధికారులకు రాఖీలను కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి ఆర్డీఓ జనార్దన్‌రెడ్డి, డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీఐ నాగార్జున, తహసీల్దార్ ఇబ్రహీం, సబ్‌జైలర్ చంద్రశేఖర్, ఎస్ఐ మాధవ రెడ్డిలతో పాటుగా జైలులో ఉన్న ఖైదీలకు చిన్నారులు రాఖీలు కట్టారు.

కొల్లాపూర్: బజరంగ్‌దళ్ నాయకులు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులతో ఒకరికొకరు రాఖీలు కట్టించారు. కార్యక్రమంలో పులి భరత్, మహేష్, రవి, శివమణి, శ్రీరామ్, తేజ తదితరులున్నారు.

తిమ్మాజిపేట: పోతిరెడ్డిపల్లిలోని వేణుగోపాలస్వామి ఆలయంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకర్తలు ఆలయంలో కాషాయ జెండా ఎగురవేసి, ఒకరికొకరు రాఖీ కట్టుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సంపర్క్ ప్రముఖ్ సూరంపల్లి సాయిబాబ, జయపాల్‌రెడ్డి, దన్నె శ్రీను పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని సిద్ధార్థ మాడల్ పాఠశాలల్లో రాఖీ పండుగను నిర్వహించారు.



కల్వకుర్తి ఆర్డీఓ జనార్దన్‌రెడ్డికి రాఖీ కడుతున్న చిన్నారులు

పద్మశాలీల అభ్యున్నతికి కృషి

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని పద్మశాలి భవనంలో శుక్రవారం పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా మేకల రాజేందర్, కార్యదర్శిగా మాకం రమేష్, కోశాధికారిగా గంజి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా వెంకటేష్, వెంకటేశం, శ్రీను, మల్లేష్, సురేష్ వ్యవహరించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, మధు, గుజ్జర్ శీను, నారాయణ, మురళి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా సంఘానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు.

పండుగ సాయన్న ఆశయాలను సాధించాలి



పెద్దకొత్తపల్లిలో పండుగ సాయన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మత్స్యకార్మిక సంఘం నాయకులు



అచ్చంపేటలో..

సాక్షి, నెట్‌వర్క్: పండుగ సాయన్న ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధించాలని ముదిరాజ్ నాయకులు అన్నారు. పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఆయన చిత్రపటాలకు నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో అజనమోని నరసింహ, బాలరాజు, రేణయ్య, ఎల్లయ్య , వెంకటస్వామి, పెద్దరాజు, మల్లేష్‌ముదిరాజ్, లింగం, కృష్ణ, ఎర్ర శ్రీను తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

తెలకపల్లి: మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన చెన్న మహేష్ గురువారం రాత్రి తన పొలం వద్ద ఆవును కట్టేసి ఇంటికి వచ్చారు. రాత్రి కురిసిన భారీ వర్షానికి భయపడిన ఆవు తెంపుకొని పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.